ప్రతి ఇంట్లో ఆయుర్వేద మొక్కలు పెంచాలి

దేవరుప్పుల, అక్టోబర్ 29: ప్రతి ఇంటి ఆవరణలో ఆయుర్వేద మొ క్కలు పెంచితే అనేక రోగాలకు పరిష్కారం లభిస్తుందని పల్లె దవాఖాన వైద్యుడు మనోజ్‌కుమార్ అన్నారు. ధన్వంతరి ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా మండలంలోని చినమ డూరు అంగన్‌వాడీ కేంద్రంలో మం గళవారం గ్లోబెల్ హెల్త్ కోసం సమావేశం నిర్వ హించారు. మనోజ్‌కుమార్ మాట్లాడుతూ కుటుంబంలో అనారోగ్య సమస్యలు రాగానే వెంటనే దవాఖానకు వెళ్లడం మానేసి ఆయుర్వేద సంబంధిత పదార్థాలు పసుపు, ఇంగువ, జీలకర్ర, తేనె, వోమ లాంటివి తీసుకుంటే సమస్యలు పరిష్కార మవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ భాను, అంగన్‌వాడీ టీచర్లు హైమావతి, లలిత, నర్సమ్మ పాల్గొన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా మల్లికార్జున్‌రావు

జనగామ చౌరస్తా, అక్టోబర్ 29 : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ కే మల్లికార్జున్ రావుకు బాధ్యతలు అప్పగిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో ప్రస్తుతం ఏడీపీహెచ్‌వోగా మల్లికార్జున్‌రావు విధులు నిర్వహి స్తున్నారు. డీఎంహెచ్‌వోగా పనిచేసిన డాక్టర్ రవీందర్ గౌడ్ ఇకపై డిప్యూటీ డీఎంహె చ్‌వోగా విధుల్లో కొనసాగనున్నారు.

బచ్చన్నపేట ఠాణాను పరిశీలించిన ఏసీపీ

బచ్చన్నపేట, అక్టోబర్ 29 : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం జనగామ ఏసీపీ పార్థసారథి ఆకస్మికంగా సందర్శించి రికార్డులు పరిశీలించారు. స్టేష న్‌లో ని కిట్లు, పెండింగ్ కేసుల గురించి ఆ రా తీశారు. రౌడీషీటర్ల వివరాలతోపాటు రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను తెలుసుకున్నారు. కోర్టు పరిధిలో ఉన్న కేసులపై మాట్లాడారు. పోలీస్‌స్టేషన్ ఆవరణ, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచిం చారు. సీఐ అబ్బయ్య, ఎస్సై హమీద్, హెడ్ కానిస్టేబుల్ నర్సిరెడ్డి, కానిస్టేబుల్స్ జమా లొద్దీన్, అనిల్, రాకేశ్, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, విద్యాలక్ష్మి పాల్గొన్నారు.

డయాబెటిక్ పేషెంట్లకు పౌష్టికాహారం అందజేత

రఘునాథపల్లి, అక్టోబర్ 29: మండలంలోని కోమల్లకు చెందిన వేల్పుగొండ మహేందర్ కూతురు పుట్టిన రోజు సందర్భంగా డయాబెటిక్ పేషెంట్లకు మంగళ వారం పోషకాహారం అందించారు. గటుక, రాగి, గోధుమ పిండి మూడు కిలోల చొప్పున 50 మందికి అందజేశారు. జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంద కుమారస్వామి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా డయాబె టిక్ పేషెంట్లు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నాయకులు మేకల నరేందర్, ఏఎంసీ డైరక్టర్ బంద కుమార్, మాజీ ఉప సర్పంచ్ మేకల మురళి, వేల్పు గొండ నర్సింహులు, తానీషా పాల్గొన్నారు.

సుభాష్ చందర్‌రెడ్డి సేవలు మరువలేనివి

రఘునాథపల్లి, అక్టోబర్ 29: కిసాన్‌సెల్ రాష్ట్ర కన్వీనర్ లింగాల సుభాష్‌చందర్ రెడ్డి సేవలు మరువలేనివని మాజీ జడ్పీటీసీలు లింగాల జగదీశ్ చందర్‌రెడ్డి, గుడి వంశీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం లింగాల సుభాష్‌చందర్‌రెడ్డి దశదినకర్మ సంద ర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ పగుడిపాటి సుగుణాకర్‌రాజు, కాంగ్రెస్ నాయకులు రాపోలు రామ్మూర్తి, గొట్టం భాస్కర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరు శివకుమార్, దిలీప్ రెడ్డి, విజయ్‌కుమార్, క్రాంతికుమార్ మినుముల యాదవరెడ్డి, లింగాజీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, చింతకింది కృష్ణమూర్తి పాల్గొన్నారు.

మండల యూత్ అధ్యక్షుడిగా కరుణాకర్

నియామకపత్రం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

జఫర్‌గడ్,అక్టోబర్ 29 : మండల యూత్ అధ్యక్షుడిగా మారేపల్లి కరుణాకర్‌ను నియ మిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తెలిపారు. ఈ మేరకు మంగళవారం మం డల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నియమాక పత్రాన్ని అందజేశారు. కరుణాకర్ మాట్లాడుతూ తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్ చార్జి పసునూరి మహేందర్ రెడ్డి, నాయకులు కడారి శంకర్, పెంతల రాజ్‌కుమార్, ఎండీ నజీర్, హిమ్మత్ నగర్ మాజీ ఎంపీటీసీ సోమయ్య, వేల్పుల యాదగిరి, కుక్కల సారయ్య, నరేశ్‌గౌడ్, ధనుంజయ్, నగేశ్, బషీర్, రియాజ్, మహేశ్ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో పీజీటీ పోస్టుకు దరఖాస్తు చేయాలి

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 29 : స్టేషన్‌ఘన్‌పూర్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో తాత్కాలికంగా ఖాళీగా ఉన్న ఇంగ్లిష్ టీచర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవా లని ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి కోరారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడు దల చేశారు.అభ్యర్థులు పోస్ట్ గ్రాడ్యుయేషన్‌తోపాటు బీఈడీ కలిగి ఉండాలని, నవం బర్ 2వ తేదీ వరకు దరఖాస్తు సమర్పించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **CHANDRAMATHI DEVI IDULAPURAM** (Old Name), W/o **BOLLOJU VENKATESHWARLU** My name changed as **PAVANI CHANDRAMATHI DEVI BOLLOJU** (New Name) W/o **BOLLOJU VENKATESHWARLU** and R/o H.No. 6-8-76, Brahmanawada, Hanamkonda, Hanumakonda Dist., TG., India, and solemnly declare.

CHANGE OF NAME

★I, **MAJAHAR SULTHANA W/o SHAIK RASHEED NAWAZ** H.No: 11-23-113, Tilak Road, L.B. Nagar, Warangal, Warangal Dist Pin-506002. TG, Here by declare that. I have changed my name **MAZHAR SULTHANA** and solemnly declare.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

వ్యవసాయ మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవు

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 29 : మండలంలోని శివునిపల్లి వ్యవ సాయ మార్కెట్‌కు నాలుగు రో జులు సెలవు ప్రకటించినట్లు మార్కెట్ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్యాశిరీష్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురు వారం దీపావళి పండుగ, శుక్ర వారం అమావాస్య ప్రభుత్వ సెల వు ఉందన్నారు. శనివారం వ్యా పారుల కోరిక మేరకు సెలవు ఇ చ్చామని, అదివారం ప్రభుత్వ సెలవు ఉందన్నారు. రైతులు గు ర్తించి పంటలను సోమవారం నుంచి తీసుకురావాలని కోరారు.

22 కిలోల గంజాయి పట్టివేత

పాలకుర్తి, అక్టోబర్ 29: వాహ నాల తనిఖీలో 22 కిలోల గం జాయి పట్టుకున్నట్లు ఎస్సై దూ లం పవన్‌కుమార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం మం డల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయం సమీపంలో వాహ నాలను తనిఖీ చేస్తుండగా అను మానాస్పదంగా ఓ వ్యక్తి బైక్‌పై వెళ్తుండగా అదుపులోకి తీసుకు న్నారు. అతడి వద్ద 22 కిలోల గంజాయి లభించిందన్నారు.

చెవిలో దూరిన తేనెటీగ.. తప్పిన ప్రమాదం

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 29 : పత్తి ఏరుతున్న రైతు చెవిలో తేనె టీగ దూరిన ఘటన మండలం లోని సముద్రాలలో మంగళ వారం జరిగింది. సముద్రాలకు చెందిన ఎల్లబోయిన అశోక్ తన పత్తి చేనులో కూలీలతో పత్తి ఏరు తుండగా పక్కనే ఉన్న వేప చెట్టుపై ఉన్న తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేశాయి. చాగ నర్సింహ తలపై దాడి చేయగా, అశోక్ చెవిలోకి తేనెటీగ దూరింది. దీంతో బాధి తుడిని వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించారు. పరీ క్షించిన వైద్యులు అశోక్ చెవిలో నుంచి తేనెటీగను తీయడంతో ప్రమాదం తప్పిందని డాక్టర్ రవి కుమార్ తెలిపారు.

సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతం చేయాలి

కలెక్టర్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, అక్టోబర్ 29 : జిల్లాలో నవంబర్ 6వ తేదీ నుంచి నిర్వహించే ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను విజయ వంతం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా మధిర తహసీల్దార్ కార్యాలయం నుంచి భట్టి విక్రమార్క, సిద్దిపేట నుంచి మంత్రి పొన్నం ప్రభాకర్, నల్లగొండ నుంచి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, హైదరాబాద్ నుంచి మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎస్ శాంతికుమారి కలిసి జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల అంశాలపై సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా చేప ట్టాలని ఆదేశించారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లను గుర్తించి వారికి అవ సరమైన శిక్షణనివ్వాలని కోరారు. సీఆర్‌పీ, గెస్ట్ టీచర్ల సేవలు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్‌లను అప్‌డేట్ చేయాలని సూచించారు. 10 ఈ బీ బ్యాక్‌లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్‌వైజర్ ఉండాలని, పది శాతం ఇండ్లను సూపర్‌వైజర్ ర్యాండ మ్‌గా ఎంచుకొని నమోదు చేసిన డాటా వివరాలు తనిఖీ చేయాలని ఆయన కోరారారు.

నేడు మండల స్థాయిలో శిక్షణ చేపట్టాలి : కలెక్టర్

సమగ్ర కుటుంబ సర్వేపై మాస్టర్ ట్రెయి నర్స్‌తో మండల స్థాయి ట్రెయినర్స్‌కు బుధ వారం శిక్షణ కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. ఎన్యూమ రేటర్లకు సర్వేపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్యూమరేటర్లకు ఐడీ కార్డు జారీ చేస్తామని పేర్కొన్నారు. జిల్లా కోడ్‌తో పాటు మండలం, గ్రామ పంచాయతీ, హాబిటేషన్ కోడ్ లను తప్పకుండా ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాట్‌లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఎన్యూమరే షన్ బ్యాక్‌లోని అన్ని కుటుంబాల సర్వే పూర్తి చేయా లని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డీఈవో రాము, ఈడీఎం గౌతమ్, ఆర్డీవోలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, డీసీ ఈబీ మాస్టర్ ట్రెయినర్ రామరాజు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు 23 మందికి ఆర్టీసీ ప్రగతిచక్ర అవార్డులు

అవార్డులకు ఎంపికైన వివిధ విభాగాల ఉద్యోగులు

జనగామ, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ) : జనగామ ఆర్టీసీ డిపోలో వివిధ విభాగాలలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన ఉద్యో గులను సెప్టెంబర్-2024 మాసంలో ప్రగతిచక్ర అవార్డులకు ఎంపిక చేశారు. మంచి ఈపీకే సా ధించిన 3 టిమ్ డ్రైవర్లు, ఏడుగురు కండక్టర్లు, ఇంధనం పొదుపు చేసిన 10 మంది సహా హైర్ బస్ డ్రైవర్లు, మెయింటెనెన్సు విభాగంలో ఇద్దరు కలిపి మొత్తం 23 మందికి మంగళవారం డిపో మేనే జర్ ఎస్ స్వాతి పుష్పగుచ్చాలు, ప్రశంశా పత్రాలు అంద జేశారు. భవిష్యత్‌లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించి ప్రయాణికుల మన్ననలు పొందుతూ డిపోకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసి స్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) డీ హుస్సేన్, అసిస్టెంట్ ఇంజి నీర్ (మెకానికల్) బీ అజయ్‌కుమార్, సూపరింటెం డెంట్ (మెకానికల్) కే రవీందర్, ఆఫీస్ సూపరింటెం డెంట్ యాదమణి రావు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ యాక య్య, అవార్డు గ్రహీతలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద స్థలాన్ని కలెక్టర్ సందర్శించాలి : సీపీఎం

జనగామ చౌరస్తా, అక్టోబర్ 29 : ఇటీవల జన గామలో జరిగిన అగ్ని ప్రమాద స్థలాన్ని జిల్లా కలె క్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించి బాధితులకు న్యాయం చేయాలని సీపీఎం నాయకులు డిమాం డ్ చేశారు. అగ్ని ప్రమాదంలో కాలిబూడిదైన విజయ, శ్రీలక్ష్మి షాపింగ్ మాల్‌తో పాటు ఎస్ఆర్ బ్రదర్స్ బట్టల దుకాణాన్ని మంగళవారం జిల్లా కార్యవర్గ సభ్యుడు బూడిద గోపి పరిశీలించి బాధి తులను పరామర్శించారు. ప్రజల భద్రతపై కలె క్టర్ నిర్లక్ష్యం వీడాలని సూచించారు. నాయకులు ఉపేంద్ర, జోగు ప్రకాశ్, చందు, లలిత, కల్యాణి, శ్రీలత, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సమస్యలు లేకుండా చూడాలి : కలెక్టర్

వడ్లకొండలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

సింగరాజుపల్లిలో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రమేశ్‌రెడ్డి

జనగామ రూరల్, అక్టోబర్ 29 : ధాన్యం కొను గోలు కేంద్రాల్లో రైతులకు సమస్యలు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం మండలంలోని వడ్ల కొండ, శామీర్‌పేటలో ధాన్యం కొనుగోలు కేంద్రా లను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతు లకు టార్పాలిన్, గన్నీ బ్యాగులు సమకూర్చాలని, ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ఇతర పరిక రాలు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే లిఫ్ట్ చేయించాలని సూచిం చారు. కొనుగోలుకు సంబంధించిన రికార్డులను అన్ లైన్‌లో అప్‌డేట్ చేయాలన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : మండలంలోని సింగరాజుపల్లి, పెద మడూరు, చినమడూరు, దేవరుప్పుల, చౌడూరు, పెద తండాల్లో ధాన్యం కేంద్రాలను సొసైటీ చైర్మన్ లింగాల రమేశ్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ. ఆయా సెంటర్ల పరిధిలోని గ్రామాల రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించా లని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు కొత్త జలేందర్‌రెడ్డి, నీలారపు వేణు యాదవ్, ముసిగుంపుల కృష్ణమూర్తి, ఇనుముల సత్తయ్య, ధరావత్ కిషన్, గుగు లోత్ పద్మ, సీఈవో కృష్ణ, సిబ్బంది రాజశేఖర్, లొడంగి కొమురయ్య, కారుపోతుల సోమయ్య, రేణు క పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పటేలుగూడెం, నవాబుపేట, వడిచర్ల, చీటూరులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జనగామ వ్యవ సాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్‌తో కలిసి మంగళవారం వారు ప్రారంభించారు. మధ్యద ళారుల ప్రమేయం తప్పించాలనే ధ్యేయంతో కొను గోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ రవీందర్, ఏవో వెంకటే శ్వర్లు, నాయకులు నీలం మోహన్, బొల్లంపెల్లి నాగేం దర్, బోయిని రాజు, బూడిద జయరాజేశ్వర్‌గౌడ్, ఏ పీఎం శంకరయ్య, సీసీలు శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లేశం, ఏఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచ్ జీపీ ఎదుట ధర్నా

పురుగుల మందు డబ్బాతో నిరసన

పురుగుల మందు డబ్బాతో ధర్నా చేస్తున్న సునీతారమేశ్

కొడకండ్ల, అక్టోబర్ 29: మండలంలోని పెద్దబాయితండా గ్రామపంచాయతీ భవనం వద్ద మాజీ సర్పంచ్ పెండింగ్ బిల్లుల కోసం పురుగుల మందు డబ్బాతో మంగళవారం ధర్నాకు దిగారు. వివరాలిలా ఉన్నాయి. తం డా మాజీ సర్పంచ్ వాంకుడోత్ సునీతారమేశ్ గ్రామ పంచాయతీ భవనాన్ని కాంట్రాక్ట్ తీసు కొని నిర్మించారు. అధికారులు బిల్లులు ఇవ్వకపోవ డంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ మాజీ సర్పంచ్ భర్తతో కలిసి పురుగుల మందు డబ్బాతో ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆమె భర్త రమేశ్ మాట్లాడుతూ గత ప్రభు త్వంలో అప్పోసప్పో చేసి గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మించినా ఇప్పటి వరకు బిల్లులు రాలేదు. ప్రస్తుతం బిల్లులు వచ్చినా, గ్రామాలు ప్రత్యేక అధికారుల పాల నలో ఉండగా అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ బిల్లులు ఇవ్వట్లేదని ఆవేదన చెందారు. ఈ విషయమై గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో నాగశేషాద్రి సూరిని వివరణ కోరగా గ్రామపంచాయతీ భవనం నిర్మాణం చేసిన స్థలం వేరే ఉండగా అతడు నిర్మాణం చేసిన సర్వే నంబర్ మరోటి కావడంతో తండావాసులు కలెక్టర్‌కు ప్రజవాణిలో ఫిర్యాదు చేశారని తెలిపారు. దీనిని డీపీవో నుంచి ఎంపీవోకు పంపగా ఆయన విచారణ నిమిత్తం బిల్లులను ఆపినట్లు తెలిపారు.

బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

బచ్చన్నపేట/తరిగొప్పుల, అక్టోబర్ 29 : బచ్చన్న పేట మండలం కొన్నె గ్రామానికి చెందిన చొప్పరి సత్త య్యకు మంగళవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నాగ పురి కిరణ్‌కుమార్‌గౌడ్ రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన అందిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు వంచ వెంకట్‌రెడ్డి, కొంక కనకరాజు, మధు, కమ లాకర్, నర్సింహ, నర్సయ్య, సిద్దులు, యాదగిరి, కృష్ణ మూర్తి, నరేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా తరిగొప్పుల మండలం అంకుషాపూర్‌కు చెందిన శివరాత్రి రాజు చిన్నతనంలోనే ప్రమాదవశాత్తు ఎడమకాలు కోల్పోగా అతడికి మెరుగైన వైద్యం కోసం రూ.1.25 లక్షల ఎల్‌వోసీని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ అందించారు. ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభా కర్ సహకారంతో ఎల్‌వోసీ మంజూరు చేయించామ న్నారు. వీటితో బాధితుడు కృత్రిమ కాలు ఏర్పాటు చేసు కోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నా యకులు ముస్త్యాల చందర్, మధుగుప్తా, శ్రీను, రా ములు, శ్రీనివాస్, మల్లేశం, సారయ్య, విద్యాసాగర్, వేణు, ఆశోక్, బాబు, రవి, సాయికుమార్ పాల్గొన్నారు.

అనుమతి లేని పటాకుల దుకాణాలపై కేసులు : సీఐ

పాలకుర్తి/రఘునాథపల్లి/స్టేషన్‌ఘన్‌పూర్/చిల్పూ రు, అక్టోబర్ 29: దీపావళి పండుగ సందర్భంగా అను మతి లేకుండా పటాకుల దుకాణాలు ఏర్పాటు చేసినా, అక్రమంగా నిల్వ చేసి విక్రయించినా సంబంధిత యజ మానులపై కేసులు తప్పవని పాలకుర్తి సీఐ గట్ల మహేం దర్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టే షన్‌లో పటాకుల దుకాణదారులు, పెట్రోల్ బంక్ యజ మానులతో సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లా డుతూ అన్ని రకాల రక్షణ పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పెట్రోల్ బంక్ నిర్వాహ కులు ఖాళీ బాటిల్స్‌లో పెట్రోల్ విక్రయించొద్దన్నారు. ఈ సమావేశంలో ఎస్సైలు దూలం పవన్‌కుమార్, చింత రాజు, యు సృజన్‌కుమార్, ఎం లింగారెడ్డి, యాకూబ్ హూస్సేన్ పాల్గొన్నారు.

దుకాణాదారులు నిబంధనలు పాటించాలి

పటాకుల దుకాణాదారులు తప్పనిసరిగా సంబంధిత ప్రభుత్వ శాఖల అనుమతులు తీసుకోవాలని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ జీ వేణు కోరారు. మంగళవారం వారు ఆయా మండల కేంద్రాల్లో పటాకుల దుకాణాలను పరిశీలించి మాట్లా డారు. దీపావళిని ప్రశాంతంగా జరుపుకునేందుకు పిల్ల లకు తల్లిదండ్రులు సూచనలు ఇవ్వాలన్నారు. పటా కుల దుకాణాల వద్ద ఎలాంటి ప్రమా దాలు జరగ కుండా యజమానులు ముందు జాగ్రత్త లు తీసుకోవా లన్నారు. జనగామ రూరల్ సర్కిల్ పరిధిలోని రఘునా థపల్లి, లింగాలఘనపురం, చిల్పూరు మండలాల్లో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇళ్లలో, షాపుల్లో, గోదా ముల్లో పటాకులు నిల్వ చేసినా, లైసెన్స్ లేకుండా విక్ర యించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా చిల్పూరు మండలం చిన్నపెండ్యాలలో పటాకుల దుకాణదారులు సంబంధిత ప్రభుత్వ శాఖల నుంచి అనుమతులు తీసు కోవాలని. ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ అన్నారు. లైసెన్స్ ఉన్న వారు మాత్రమే పటాకులు విక్రయించా లని సూచించారు. నిబంధనలు పాటించకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

పటాకుల గోదాములను పరిశీలించిన డీసీపీ

జనగామ చౌరస్తా : దీపావళి పండుగ సందర్భంగా జిల్లాలో అనుమతి లేకుండా పటాకులు విక్రయిస్తే సంబంధిత వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామని వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పలు పటా కుల విక్రయ కేంద్రాలతో పాటు శివారు ప్రాంతాల్లోని గోదాములను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాపారులకు సంబంధించిన అనుమతి పత్రాలతో పాటు ఫైర్ సేఫ్టీ ఇన్‌స్టాలేషన్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ జిల్లా ప్రజల భద్ర తను దృష్టిలో పెట్టుకొని తనిఖీలు నిర్వహించినట్లు తెలి పారు. ఆయన వెంట జనగామ అర్బన్ సీఐ పీ దామో దర్‌రెడ్డి, ఎస్సై రాజేశ్, సిబ్బంది ఉన్నారు.

ఓపీఎస్‌లను జేపీఎస్‌లుగా గుర్తించాలి

పాలకుర్తి, అక్టోబర్ 29: కొన్నేళ్లుగా పంచాయ తీరాజ్ విభాగంలో ఓపీఎస్‌లుగా పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులను జేపీఎస్‌లుగా గుర్తిం చాలని తెలంగాణ పంచాయతీ సెక్రటరీస్ ఫెడరే షన్ జిల్లా ప్రతినిధులు మాడరాజు సంతోష్, చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఎంపీడీవో ఆవుల రాములు, ఎంపీవో రవీందర్‌కు వారు వినతి పత్రం అందజేశారు. నాలుగేళ్లు పని చేసిన జేపీఎస్‌ను గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శు లుగా గుర్తించాలన్నారు. ఉపాధి హామీ నుంచి పంచాయతీ కార్యదర్శులకు మినహాయించాలన్నా రు. సమావేశంలో చిట్యాల మంజుల, ప్రియాంక, సంగీత, గణేశ్, పరశురాములు పాల్గొన్నారు.

108 బంగారు పద్మాలతో పూజలు

చిల్పూరు, అక్టోబర్ 29 : మండల కేంద్రం లోని బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం స్వామివారికి అష్టాదశ పాద పద్మా రాధన పూజలు చేశారు. తిరుపతిలో నిర్వహించి నట్లు 108 బంగారు పుష్పాలతో కొలిచారు. ఈ సందర్భంగా ఆలయ ఇన్‌చార్జి ఈవో మోహన్ బాబు మాట్లాడుతూ అష్టాదశ పాద పద్మారాధన పూజలను ప్రతి మంగళవారం నిర్వహిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్‌రావు, మాజీ దేవస్థాన డైరెక్టర్ సంగోజు మోహన్‌చారి, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ పాల్గొన్నారు.

బతుకమ్మకుంటలో యథేచ్ఛగా కార్ల డ్రైవింగ్

జనగామ చౌరస్తా, అక్టోబర్ 29 : జనగామ పోలీసుల మాటలను కొందరు యువకులు బేఖా తర్ చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంటలో మంగళవారం పలువురు యువకులు మళ్లీ యదేచ్ఛగా కారు, బైక్‌తో చక్కర్లు కొట్టారు. ఇటీవల బతుకమ్మకుంటలో ప్రమాదవశాత్తు ఓ కారు బోల్తాపడి ఇద్దరు వ్యక్తులు తృటిలో ప్రాణా పాయం నుంచి బయటపడ్డారు. ఈ సంఘటనతో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా కార్లు, బైక్‌లు డ్రైవింగ్ చేయొద్దని, చిన్న పిల్లలతో కలిసి పెద్దలు బట్టలు ఉతుకొద్దని అర్బన్ సీఐ దామోద ర్‌రెడ్డి ప్రజలకు సూచించారు. అయినా కొందరు యువకుల తీరు మారడం లేదని స్థానికులు పలువురు తెలిపారు.

మృతుడి కుటుంబానికి రాజయ్య పరామర్శ

చిల్పూరు, అక్టోబర్ 29 : మండలంలోని కచర్ల తండాలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షు